కథ

''ఏమిటోయ్? అంత సంతోషంగా కనిపిస్తున్నావు. ఎక్కడ్నించి ఆ ఉత్తరాలు?'' ఆఫీసు నుండి వస్తూనే రామ్మూర్తి రాధ చేతిలోని ఉత్తరాలను చూసి అడిగాడు.

''ఒకటేమో మా పెదనాన్న కూతురు వసుధ రాసింది. ఇంకోటి మీ తమ్ముడి దగ్గర్నుంచి''

# బంధుత్వాలు

''అలాగా! అంతా క్షేమమేనా? ఏమిటి సంగతులు'' టై లూజ్ చేసుకొని సోఫాలో రిలాక్స్ అవుతూ అన్నాడు.

''ఆ! అంతా బాగున్నారు. రెండు ఉత్తరాల సారాంశం ఒక్కటే. వాళ్ళ పిల్లల్ని ఈ వేసవి సెలవులకు మన దగ్గరకు పంపిస్తున్నారట. పెద్దవాళ్ళకు రావటానికి వీలుపడటం లేదట. ఫలానా బస్సుకు, ట్రైన్‌కు పంపిస్తున్నాము. జాగ్రత్తగా రిసీవ్ చేసుకోండి అని రాశారండి'' అంటూ కాఫీ కప్పు అందించింది రాధ.

''అలాగా! నాకు టైమ్ ఉంటుందో ఉండదో. ఉదయాన్నే నాకు ఆఫీస్‌కు లేటవకుండా చూసుకోవాలి''

''అదేంటండీ! అలా అంటారు? పాపం వాళ్ళు పిల్లలు ఎలా రాగలుగుతారు. ఎలాగో ఓ గంట పర్మిషన్ పెట్టి అయినా వెళ్ళక తప్పదు. రాకరాక వస్తున్నారు. మన పిల్లలకు కూడా సరదాగా ఉంటుంది'' అంటూ ఉండగానే పింకీ, సన్నీ స్కూలు నుండి వచ్చేశారు.

విషయం తెలుసుకుని ఎగిరి గంతులేస్తూ ''హాయ్! ఎంచక్కా హాలిడేస్‌లో అందరం కలిసి ఎంజాయ్ చేయవచ్చు'' అని సంబరపడిపోయారు.

రామ్మూర్తి బస్టాండుకు ఒకరోజు, స్టేషన్‌కు ఒకరోజు వెళ్ళి పిల్లల్ని తీసుకురావలసి వచ్చింది.

★★★

పింకీ, సన్నీతోపాటు రాధ చెల్లెలు పిల్లలు రమ్య, రవి, రామ్మూర్తి తమ్ముడి పిల్లలు రేవంత్, అఖిల మొత్తం ఆరుగురు కలవటంతో ఇల్లంతా సందడి సందడిగా వుంది.

రామ్మూర్తి, రాధలకు అటు ఇటు ఉన్న బంధువులలో హైదరాబాద్‌లో ఉన్నవాళ్ళు ఎవరూ లేరు వీళ్ళ తప్ప. అందుకే ఏదయినా ముఖ్యమైన పనివున్నా, సెలవులు హాయిగా గడపాలన్నా, ఇక ఏవో పరీక్షలని, ఇంటర్‌వ్యూలని ఎవరో ఒకరు ఏదో ఒక పనిమీద హైదరాబాద్ వస్తూనే వుంటారు. వచ్చిన వాళ్ళు రామ్మూర్తి, రాధలకు గెస్టులవుతూనే వుంటారు.

రామ్మూర్తి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. ముచ్చటైన ఇద్దరు పిల్లలు. చక్కనైన సంసారం! భార్యాభర్తలిద్దరికీ బంధుప్రీతి ఎక్కువ. అందుకే ఎవరొచ్చినా, ఎన్నాళ్ళున్నా విసుక్కోకుండా వాళ్ళకు అతిథి మర్యాదలు అవీ బాగానే చేసి వాళ్ళను సంతోషపెట్టి వీళ్ళు సంతోషపడిపోతూ ఉంటారు.

''పెద్దమ్మా! నాకు రవ్వలడ్డు చేసిపెట్టవా?'' అంటూ రమ్య, ''పెద్దమ్మా! నాకు కజ్జికాయలు కావాలి'' అంటూ రేవంత్ ఇలా ఒకళ్ళతో ఒకళ్ళు పోటీపడుతూ ఎవరికి ఏమేం కావాలో ఏవి ఇష్టమో లిస్ట్ చెప్పేస్తున్నారు రాధకు.

''ఆ! ఆ! ఆగండర్రా! అవన్నీ ఒకేసారి తింటే కడుపునొప్పి వస్తుంది కాని, రోజుకో రకం చేసి పెడతాలే. అల్లరి చేయకండి'' అని సర్దిచెప్పింది రాధ.

పిల్లలు వస్తున్నారని తెలియగానే గవ్వలు, మిక్చర్, మురుకులు లాంటివి ముందుగానే చేసి డబ్బాల్లో పోసి పెట్టింది రాధ.

టీవీ చూస్తూ, ఆటలాడుతూ అటొచ్చి, ఇటొచ్చి అడిగి పెట్టించుకొని ఆ డబ్బాలు వాళ్ళొచ్చిన మర్నాడే ఖాళీ చేసేశారు. చిరుతిండి లేకుండా కాసేపయినా ఉండలేరు వాళ్ళు.

అయినా రాధ ముఖంలో అలసట అనేది కనిపించలేదు. వాళ్ళు కోరిన ప్రకారం రోజుకో రకం ఫలహారాలు అవీ చేసిపెడుతోంది.

రామ్మూర్తి కూడా ఆఫీసు నుండి వచ్చేటప్పుడు వాళ్ళకోసమని రోజూ బిస్కెట్లు, చాక్లెట్లు, స్నాక్స్, ఫ్రూట్స్ ఏవో ఒకటి తీసుకువచ్చి ఇస్తున్నాడు.

ఉదయం లేచింది మొదలుకొని క్షణం తీరికలేకుండా ఇంటి పనులతో సతమతమవుతోంది రాధ. పది రోజులు గడిచేసరికి ఒళ్ళు అలిసి ఒకరోజు రాత్రికి జ్వరం వచ్చింది రాధకు. రాత్రంతా నిద్రపోలేదు. అయినా పడుకుంటే పిల్లలకు ఎవరు చేసిపెడతారు అని టాబ్లెట్ వేసుకుని నీరసంగానే లేచి పనులన్నీ చేసింది.

హైదరాబాద్‌కు ఎవరొచ్చినా సిటీ చూడాలని తప్పకుండా అనుకుంటారు. ఇక పిల్లల సంగతి సరేసరి.

రామ్మూర్తి ఆఫీసుకు రెండు రోజులు సెలవుపెట్టి కొన్ని, శని ఆదివారాలు కొన్ని, గోల్కొండ, జూపార్క్, మ్యూజియం లాంటి ముఖ్యమైన ప్రదేశాలను చూపించాడు.

★★★

''ఏమిటి రాధా! ఈరోజు ఆదివారం కదా, నాకు రెండవసారి కాఫీ ఇవ్వలేదే?''

''అయ్యో! మర్చిపోయానండీ! అఖిల వాళ్ళు ఏపిల్ జ్యూస్ కావాలంటే తీసి ఇస్తున్నాను''

''సరే సరే! ఇప్పుడేమీ వద్దులే! ఏకంగా భోజనం చేస్తాలే'' అన్నాడు రామ్మూర్తి.

''అమ్మా! నాకు అన్నంలో పెరుగు వేయకుండా ఈరోజు మజ్జిగ పోశావేమిటి?'' అంటూ పేచీ పెట్టాడు సన్నీ భోజనాలప్పుడు.

''రేవంత్ అన్నయ్యకు పెరుగుపచ్చడి కావాలంటే చేశాను. ఈరోజుకి మజ్జిగ పోసుకో నాన్నా! పెరుగు రేపు వేసుకుందువుగాని'' అంటూ సర్దిచెప్పింది రాధ.

ఒకటి, రెండు సంవత్సరాల తేడాతో దాదాపుగా పిల్లలందరూ పది, పన్నెండు సంవత్సరాల లోపువారే అవటం వల్ల వాళ్ళు ఆటపాటలలో, అల్లరిలో బాగా కలిసిపోయారు. పింకీ, సన్నీ కూడా వాళ్ళతో సరదాగా గడిపారు.


సెలవులు అయిపోవస్తున్నాయి. ఇక రెండు రోజులలో స్కూళ్ళు తెరుస్తారనగా పిల్లలందరూ ఎక్కడి వాళ్ళక్కడికి వెళ్ళిపోయారు. పింకీ, సన్నీ కూడా స్కూలికి వెళ్ళే మూడ్‌లో వాళ్ళ పుస్తకాల అలమారాలు సర్దుకుంటున్నారు. ఎప్పటిలాగా ఈసారి సెలవుల్లో కూడా కాసేపు జి.కె, ఇంగ్లీష్ గ్రామర్ లాంటివి చదవటానికి వాళ్ళకుగాని, చదివించటానికి రాధకు, రామ్మూర్తికిగాని కుదరలేదు.

పిల్లలు ఊరికి వెళ్ళేటప్పుడు వాళ్ళకోసం రెడీమేడ్ డ్రెస్‌లు కొన్నాడు రామ్మూర్తి. సంబరంగా కొత్తబట్టలు వేసుకొని చూసుకుని

మరీ దాచుకున్నారు పిల్లలు. వాళ్ళను జాగ్రత్తగా బస్ ఎక్కించి పంపించాడు. వాళ్ళు క్షేమంగా చేరిందీ లేనిదీ రామ్మూర్తే ఫోన్ చేసి వె టనే కనుక్కున్నాడు. వాళ్ళు ె ్ళాక వారం గడిచినా అక్కడి నుండి మ ఏ సమాచారంగానీ లేదు.

మళ్ళీ పింకీ, సన్నీ స ్కూలు, రామ్మూర్తి ఆఫీసు, రాధ ఇంటి పను ో ఎవరి గొడవలో వాళ్ళు పడిపోయారు.

మరో పదిరోజులు ి ిచాక ఓ ఉత్తరం వచ్చింది. అది ఇందిరమ్మ ి దగ్గర నుండి. ఆవిడ రాధకు దూరపు బంధువు. వరుసకు అత్తయ్య అవు ంది. దూరపు బం వు అన్నమాటేగాని ఆమెకు ందరి విషయాలు ఎప్పటికప్పుడు వైర్‌లేస్ ్వారా అందినట్లు తెలిసిపోతుంటాయి. ఆమె అందరి సంగతులు ఏదో విధంగా రాబట్టుకుని వాటికి ఇంకా ఉన్నవి లేనివి కల్పించి అందరికీ ప్రచారం చేస్తూంటుంది. అంతకు ముందు ఆకాశవాణి అనే ఆవిడ బిరుదు ఈమధ్య ఇంటర్‌నెట్ ఇందిరమ్మగా మారిపోయింది.



అబ్బరాజు జయలక్ష్మి

ఇంతకీ ఇందిరమ్మగారు ఏం వ్రాసిందంటే అన్నట్లు ఉత్తరాల్లో కూడా డైరెక్టుగా ఎదు వ్యక్తితో మాట్లాడుతున్నట్లు వ్రాయటం ఆ ప్రత్యేకత.

''అదేవిటే రాధా! మొన్న సెలవులకి ఇంటికి పిల్లలందరూ వస్తే వాళ్ళ సరిగా చూడలేదట మీరు. ఎన్టీఆర్ గార్డెన్‌గాని, రామో ఫిల్మ్‌సిటీగాని, ఏ చూపించలేదటగా పిల్లలకు సరిగా తిం కూడా పెట్టలేద వాళ్ళకేమీ కాలక్షేప కాలేదని, బో కొట్టిందని వ గొడవ పెట్టార వాళ్ళు వాళ

అనుకుంటున్నారని నాకు తెలిసిందిలే. అయి నువ్వేం బాధపడకమ్మా! నేను వాళ్ళకు ఏ సర్దిచెప్పానులే. సిటీలో తిరగటం అం మాటలా. అయినా నువ్వు ఒక్కదానివే అంద ఏం చేసిపెడతావు'' అంటూ ఏమేమో వ్రాసిం ఇందిరమ్మగారు.

ఆ ఉత్తరం చదివిన రాధకు చా బాధనిపించింది. పిల్లలు వెళ్ళి ఏం చెప్పారో వా ఏం అర్థం చేసుకున్నారోగాని అంత కష్ట వాళ్ళకు ఏ లోపం లేకుండా చూసుకుంటే ఇ నిందలు వేయటం ఏమిటి? నిజం చెప్పాలం వాళ్ళు ఉన్నన్ని రోజులు తన పిల్లలను ఆయన కూడా సరిగా పట్టించుకోలేదు. అందుకు ఇ ఫలితం? అంటూ బాధపడుతున్న రాధ చూసి రామ్మూర్తి ''నాకు తెలుసు రాధా! ను

నీ అనారోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా చాలా శ్రమపడ్డావు. వాళ్ళకు కావలిసినవన్నీ అడిగి మరీ నీ చేత చేయించుకున్నారు. వాళ్ళు అలా సరదాగా మొహమాటం లేకుండా ఉన్నందుకు మనం కూడా ఆనందించాము. ఇక చూడాల్సినవి అంటావా నెలరోజుల్లో మనకు వీలయినన్ని చూపించాము. పాతికేళ్ళ బట్టి సిటీలో ఉన్న మనమే చూడాల్సిన ప్రదేశాలు అన్నీ చూడలేదు. అయినా హైదరాబాద్‌లో ఉంటున్న వాళ్ళకి వచ్చిన చుట్టాలకు సిటీ చూపించటమే ధ్యేయంగా ఉండాలని అనుకోకూడదు'' అన్నాడు రామ్మూర్తి.

''మన గురించి అందరూ ఏమనుకుంటున్నారోనండీ! ఇందిరమ్మత్తయ్య ఇలా రాసిందేమిటి?''

''మనం ఎంత మంచితనంతో వ్యవహరించినా ఒక్కోసారి ఎదుటివాళ్ళ దృష్టిలో చెడ్డవాళ్ళమై పోతూ వుంటాము. ఎందుకంటే మంచితనాన్ని చేతకాని తనంగా భావించే రోజులు ఇవి. ప్రతివాళ్ళు ఎవరి స్వార్థం వాళ్ళు చూసుకుని ఎదుటివాళ్ళ నెత్తిన చెయ్యి పెట్టాలని చూసేవారే. తమ బ్రతుకులు తాము బ్రతుకుతూ ఇతరులకు ఎటువంటి ఇబ్బంది క కుండా నడుచుకునేవాళ్ళు రాను రాను త పోతున్నారు. ఇటువంటి వాళ్ళు- వాళ్ళు ప్ర ంతంగా వుండరు, మరొకరిని ప్రశాంతంగా ఉ నివ్వరు. వీళ్ళవల్ల మనలాంటి వాళ్ళకు ఎ డూ ఏదో ఒక మనస్తాపం ఏర్పడుతూనే వు టుంది.

ల్లలతోపాటు మా తమ్ముడు వాళ్ళు, మీ చె లు వాళ్ళు కూడా వచ్చి ఉన్నాగాని, లేదా పి ను సెలవులంతా మన దగ్గరకు పంపి నె రోజులు వాళ్ళు హాయిగా ఉండాలని అ కోకుండా ఉన్నాగాని ఈ అపోహలు, మ స్పర్థలు ఏర్పడేవే కాదు. ఒకవేళ వాళ్ళు ఏదో అ కున్నాగాని ఇందిరమ్మగారు అవన్నీ మనకు వ్రా యటం వలననే కదా మన మనసులు గా పడింది! ఇందిరమ్మ లాంటి వాళ్ళకు ఇది క ఆనందం! ఏమీ ఎరగనట్లే ఉంటూ ఎదుటివారికి చింతలు, చికాకులు కలిగించి తాము ఆనందించటం ఇదొక రకం శాడిస్టు మెంటాలిటీ. ఇటువంటి వాళ్ళ గురించి అనవసరంగా మన మనసు పాడుచేసుకోవటం ఎందుకు రాధా? మనవల్ల ఏ పొరపాటు లేనప్పుడు, మన మనసులు నిష్కల్మషంగా వున్నప్పుడు ఇటువంటి వాటిని గురించి అసలు పట్టించుకోకూడదు.

సహజంగా పెద్దల బుద్ధులు, అలవాట్లతోపాటు మాటలు, ప్రవర్తన కూడా అవలీలగా వాళ్ళ పిల్లలకు వంటబడతాయి. మనం ఎంత బాగా చూసుకున్నా ఆ పిల్లల మనస్తత్వాలు అటువంటివి కాబట్టి వాళ్ళు మన గురించి ఏదో చెప్పారు. పెద్దవాళ్ళు కూడా అవన్నీ విశ్వసించారు. మీ ఇందిరమ్మత్తయ్య దానికి ఇంకాస్త రంగులు పూసింది. ఈ విషయాలన్నీ ఇంతటితో మర్చిపోదాం. కాని మనం చేయవలసిందల్లా ఒకటే. మన పిల్లలకు అటువంటి బుద్ధులు రాకుండా చూసుకుందాం. ఈ విషయాలేవీ వాళ్ళకు తెలియనివ్వకు'' అంటూ అనునయంగా మాట్లాడుతున్న రామ్మూర్తిని చూసి-

''మీరెంత మంచివారండీ! మీలాంటి పెద్ద మనసు అందరికీ ఉంటే ఎంత బాగుంటుంది'' అంటూ కళ్ళు తుడుచుకుంది రాధ.

''పెద్దమనసు లేకపోయినా చిన్న బుద్ధులు ఉండకూడదు రాధా! బంధువులంటే రాబందులు కాదు, ఆపద్బాంధవులు అన్నట్లు ఉండాలి. అప్పుడు బంధుత్వాలు బలపడి పది కాలాలపాటు నిలిచి ఉంటాయి. పనిగట్టుకుని అసత్యాలను సత్యాలుగా ప్రచారం చేసే మీ అత్తయ్యలాంటి మాటలను సీరియస్‌గా తీసుకొని నువ్వు బాధపడకు'' అంటూ రాధను ఓదార్చాడు రామ్మూర్తి. అవసరానికి మాత్రమే ఉపయోగించు కుని, అవసరం తీరాక ముఖం కూడా చూడని, ఎలా ఉన్నారో కూడా పట్టించుకోని స్వార్థపరులైన బంధువులకు సాధ్యమైనంత వరకూ దూరంగా ఉండటమే శ్రేయస్కరం. ★

## సెల్ఫ్ ...టెంప్టింగ్

★ రా ముఖర్జీకి, గోవిందాకు చెడిందట. (అసలే నా వుంటే కదా చెడ్డానికి అంటోంది రాణీ ముఖర్జీ)

★ ఈ ధ్య అసలు మందు జోలికే వెళ్లడం లేదు (మందా! దెలా ఉంటుందబ్బా! అని అడుగుత దిప్పుడు)

★ ఎ్స్‌పోజ్ చేయనని కరాఖండీగా చెప్పిందిట. (నేనె డూ ఎక్స్‌పోజ్ చేయను. సెక్స్‌పోజ్ చేస్తానని జోకుతో ది)

★ స్ట్రక్చర్, నా లుక్స్, టోటల్‌గా నా బాడీ నాకు పెద్ద ఎ ట్. నన్ను చూసి నేనే అప్పుడప్పుడు టెంప్ట్ అవుతాను... అంటోంది రాణీ ముఖర్జీ కుర్రకారును కసెక్కించేలా నవ్వుతూ.

- విశ్రుత

